

# భారత ప్రధానికి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు చేసిన నాయకులు కార్యకర్తలు

చెన్నారావుపేట జూన్ 10 (వుదయం న్యూస్ ప్రతినిధి)
చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఉప్పరపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలోభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ చరిత్రలో అత్యధిక కాలం సేవలందించిన. ప్రధానమంత్రులలో ఒకరిగా నిలిచిన సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్కొండ రైల్వే బోర్డ్ మెంబర్ సంగెం శంకర్ ఎస్ టి. జిల్లా మాజీ అధ్యక్షులు గుగులోత్ అమ్ము నాయక్, సీనియర్ నాయకులు మెరుగు కుమారస్వామి బూత్ అధ్యక్షుడు నవీన్ల రాజేంద్ర ప్రసాద్ మరియు యువ కార్యకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో విశేష కృషి చేస్తున్న దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. ఆయనకు దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు కలిగి మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందిస్తూ, ప్రస్తుతం కూడా దేశ ప్రధానమంత్రిగా కొనసాగుతున్న ఏకైక నాయకుడు శ్రీ నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ ప్రజాస్వామ్య అధినేతగా నిలవడం దేశానికి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు

# ప్రధానమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు



చిట్యాల జూన్ 10(వుదయం ప్రతినిధి)
ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాల మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద మధ్యతరగతి ప్రజల కోసం తీసుకువచ్చి భారతదేశయాన్ని ప్రపంచ దేశాల్లో ప్రథమ స్థాయిగా నిలిపిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు ఇలాంటి సంక్షేమ పథకాలు మరిన్ని ప్రజలకు అందజేయాలని ఇంకసేవ చేయాలని మోడీ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటు హనుమంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ రాయిని శ్రీనివాస్ వల్లల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ సత్య శారద సమీక్ష.





వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 10.
జిల్లాలో చేపట్టుతున్న కీలక అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేఏసీఆర్‌డీఎల్‌ఐఎస్, కొనైమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (కేఎల్‌ఐఎస్), వరంగల్ విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (కేఎంటీపీ), ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్‌ఆర్), జాతీయ రహదారి–163జీ ప్రాజెక్టుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ విభాగాల ప్రతినిధులతో కలిసి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, నిర్మాణ పనులు, పెండింగ్ అంశాలు, ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమా, ఉమారాణి, ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌డబీ, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, సంబంధిత తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా రాఘవరెడ్డిని కలిసిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు.



ధర్మసాగర్ జూన్ 10 ( వుదయం ప్రతినిధి) ఈరోజు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలపై చర్చించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సహకార నూనెగింజల ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్, మాజీ వరంగల్ వెస్ట్ డీసీసీ బ్యాంక్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జంగా రాఘవ రెడ్డి ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయనకు వివరించారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా విన్న శ్రీ జంగా రాఘవ రెడ్డి వాటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ప్రజారోగ్య రంగంలో అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా కరోనా కాలం నుండి నేటి వరకు ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఆరోగ్య పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయి వరకు ప్రజలకు చేరవేయడంలో ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డా. మహేందర్ రావు పుట్ట (వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ హెచ్ ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్రం), డా. అభినందన్ రెడ్డి (హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు), ఎం.డి. రుక్ముద్దీన్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎస్‌టీఎల్‌ఎస్ రాజేంద్ర ప్రసాద్ (జిల్లా ప్రధాన కార్యదర్శి), సోషల్ వర్కర్ నరేష్ (రాష్ట్ర కోశాధికారి), ఏఎన్‌ఎంలు అనిత రెడ్డి, వినోద (జిల్లా ఉపాధ్యక్షులు), కాంటిన్జెన్సీ వర్కర్ సంతోష్, ఈసీ సభ్యులు మరియు ఇతర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

# బడిబాటే బంగారు భవిష్యత్తులకు తొలిమెట్టు! బడికి రండి..కలలను నిజం చేసుకోండి!



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి): బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రాయపర్తి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాయపర్తి,ప్రాథమిక పాఠశాల రాయపర్తి, ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం రాయపర్తి వారి ఆధ్వర్యంలో రాయపర్తి కేంద్రంలోని బస్టాండ్ ఆవరణము నుండి రాయపర్తి గ్రామంలోని ముస్లిం బజార్, మాల కాలనీ ,రాయపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు బడిబాట కార్యక్రమాన్ని ర్యాలీ రూపంగా నిర్వహించారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలు , జూనియర్ కళాశాలలోకొత్తగాచేరుతున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి సదుపాయాలను మధ్యాహ్న భోజనము, అల్పాహారము, ఉచిత పాఠ్యపుస్తకములు, రవాణా చార్జీలు, స్కాలర్షిప్స్, నాణ్యమైన విద్యను అందించేటి క్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయపర్తి నందు అనేకమైనటువంటి సదుపాయాలు కల్పిస్తుంది. నాణ్యమైన విద్యను అందిస్తుంది. ఐఎఫ్బి ప్యానెల్ ద్వారా విద్యా ప్రమాణాలు పెంచుతున్నారు అనుభవజ్ఞులైనటువంటి లెక్చరులచే పాఠ్యాంశ బోధన చేయడం జరుగుతుంది కాబట్టి వినియోగించుకోవాలని కోరారు .ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ
ఎన్నో ఏండ్ల పురాతన సరస్వతీ నిలయమైన మన పాఠశాలలో అనేకమైనటువంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది. విద్యార్థులకు అందుబాటులో ఉండేటువంటి ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు బోధిస్తున్నందున విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అనేకమైన సౌకర్యాలు ఉదయం వేళఅల్పాహారము,సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనము
వారానికి మూడు రోజులు ఉడికించిన కోడిగుడ్లువారానికి మూడు రోజులు రాగి జావా ,ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత నోట్ పుస్తకాలు, ఐఎఫ్బి ప్యానల్ ద్వారా విద్యాబోధన ,గ్రంథాలయ సదుపాయము ఉదయం వేళ అల్పాహారం అన్ని విధాలుగా ఉన్నటువంటి సైన్స్ పరికరాలువిద్యార్థులకు క్రీడల్లో ఆసక్తి కలిగించే విధంగా క్రీడా సామాగ్రి సకల వసులతో వసతులతో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సెక్రటరీ పాఠశాల రాయపర్తి నందు అనుభవం అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయుల చేత ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని తరగతులకు బోధించే విధంగా అందరూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండడం విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు. మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను పంపించి మానసిక ఒత్తిడి, పిల్లలకు అలసట కలిగించేవిధంగా,ఆర్థికపరమైనటువంటి భారాన్ని భరించడం కంటే అన్ని సదుపాయాలు కలిగినటువంటి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విద్యాసంస్థల అయినటువంటి ప్రాథమిక పాఠశాల రాయపర్తి, ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం రాయపర్తి , జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల రాయపర్తి , ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయపర్తి నందు అందరూ తల్లిదండ్రులు చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ ఎన్ సోమయ్య ,కె నవీన్ కుమార్ పి రాజిరెడ్డి ,డి శ్రీనివాస్, ఏ నాగరాజు, బాలకృష్ణ, రాజు , రాజేందర్ , ఉపాధ్యాయులు ఎస్ వి బి శర్మ , ఉపేందర్ ,జి ప్రవీణ్ రెడ్డి ,సురేందర్ రోజా రాణి,రాధా,కె శ్రీనివాస్ సంధ్య , సిఆర్పి సంధ్య , నాన్ టీచింగ్ , సతీష్ ,స్వాతి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితుడికి అందజేత



చిట్యాల జూన్ 10(వుదయం ప్రతినిధి)
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితుడికి అందజేసినట్లు చిట్యాల ఎస్ఐ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు చిట్యాల గ్రామానికి చెందిన సురేందర్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకుని చిట్యాల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు సమర్పించగా పోలీస్ స్టేషన్ సిబ్బంది సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో మొబైల్ వివరాలను నమోదు చేసి కానిస్టేబుల్ లాల్ సింగ్ నిరంతరం సాంకేతిక నిఘా ఉంచి, సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా సదరు మొబైల్ ఫోన్ యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని, లొకేషన్‌ను గుర్తించి ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా రికవరీ చేసి బాధితుడైన సురేందర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోగొట్టుకున్న తన విలువైన మొబైల్ ఫోన్‌ను అప్పగించినట్లు వెల్లడించారు. మరోవైపు బాధితుడు సురేందర్ ఎస్ఐ సతీష్ కు కానిస్టేబుల్ లాల్ సింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అమ్మ మాట అంగన్‌వాడీ బాటను విజయవంతం చేయాలి

***అంగన్‌వాడీ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ***

మహాదేవపూర్ జూన్ 10(వుదయం ప్రతినిధి)గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల సమగ్ర ఆరోగ్యం పోషణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ ప్రత్యేక గ్రామసభ నిర్వహించగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మహాదేవపూర్ సిడిపివో రాధికా రెడ్డి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బడి బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడీ బడి బాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల వయసు లోపు ఉన్న పిల్లలందరిని అంగన్వాడీ స్కూల్స్ లో చేర్పించి పిల్లల సమగ్ర అభివృద్ధి కి బాటలు వేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే విభిన్న సేవలను గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు మన పిల్లల ప్రగతికి పునాది అని చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లుల సంరక్షణకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అమ్మ మాట అంగన్‌వాడీ బాట పథకం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సేవల ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయం నుండి తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని, బలాన్నిచ్చే ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లోపం లేకుండా అందించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఆర్డీఓ రవీందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజాబాబు, ఎంపీడీఓ, రవీంద్రనాథ్, ఎంఆర్ఓ, సత్యనారాయణ స్వామి, అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లు, ఆయాలు, తల్లితండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ సేవలను వినియోగించుకోవాలి

భూపాలపల్లి జూన్ 10(వుదయం విలేకరి) ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి గర్భిణీలు సేవలను వినియోగించుకోవాలి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రతినెల తొమ్మిదో తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీన రేగొండ పీహెచ్సీలో నిర్వహించడం జరిగినది అని తెలిపారు ఈ కార్యక్రమాన్ని 10 సంవత్సరాల నుంచి నిర్వహించడం జరుగుతుందని , గర్భిణి స్త్రీలకు నాణ్యమైన సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించడం తల్లి శిశు మరణాలను తగ్గించడం హైరిస్క్ గర్భధారణను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో అందించబడే సేవలు గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు రక్తపోటు బరువు రక్తహీనత పరీక్షలు రక్తం మూత్ర పరీక్షలు మరియు ఇతర అవసరమైన వ్యాపరీక్షలు గర్భస్థ శిశు పెరుగుదల అంచనా అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ సేవలు హైరిస్ గర్భిణీలను గుర్తింపు ప్రత్యేక పర్యవేక్షణ ఐరన్ ఫోలిక్ యాసిడ్ కాల్షియం మాత్రల పంపిణీ ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన పోషకాహారం తల్లిపాల ప్రాముఖ్యత కుటుంబం మద్దతుపై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తమ మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు వెంట తీసుకురావాలి కనీసం నాలుగు ఏఎంసీ చెకప్ లు చేయించుకోవాలి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షిత మాతృత్వం ఆరోగ్యకరమైన శిశు లక్ష సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా 237మంది గర్భిణీ స్త్రీలను పరీక్షలు జరిపి 46 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలను సేవలు అందించడం జరిగినది అని పేర్కొన్నారు.

# ఇసుక క్వారీలో అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయడం పై ఫిర్యాదు

భూపాలపల్లి జూన్ 10(వుదయం విలేకరి)భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని కన్నెపల్లి క్వారీ లోడింగ్ పాయింట్ వద్ద లోడింగ్ చేయడానికి నిబంధనలకు విరుద్ధంగా 3000 రూపాయల డబ్బులు డిమాండ్ చేయడంపై టీజీఎండిసి మేనేజింగ్ డైరెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు లింగంపల్లి రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కన్నెపల్లి ఇసుక క్వారీ వద్ద లోడింగ్ లో టీజీఎండిసి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ కు డబ్బులు డిమాండ్ చేశారాని, ప్రభుత్వానికి అన్ని రకాల రుసుములు చెల్లించిన ప్రధానంగా డబ్బులు డిమాండ్ చేయడంపై ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు ఇదేంటి అని ప్రశ్నిస్తే డబ్బులు ఇస్తేనే లోడింగ్ లేదంటే లేదు అంటూ దురుసుగా ప్రవర్తించాడని తెలిపారు ఈ విషయంపై టీజీఎండిసి పిఓ కు ఫోన్ లో సంపాదించగా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారి విచారణ జరిపి సదరు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి



మహబూబాబాద్ జిల్లా జూన్ 10 (వుదయం ప్రతినిధి):గూడూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్ (ఙాతీతీఅజవ ఙాశ్రీఅజవ)" కార్యక్రమం మరియు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు రహదారి భద్రత, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్పీ గారు గ్రామ పంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవిస్తోందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.
గ్రామ పంచాయతీలు అమలు చేస్తున్న "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" నిర్ణయం అభినందనీయమని, ఈ నిర్ణయం తీసుకున్న గ్రామాల సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు.
అదేవిధంగా "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఈ రోజు నిర్వహించిన గ్రామసభల్లో ఒక్కరోజే 119 గ్రామపంచాయతీలు, 09 వార్డులలో సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు కలిసి ప్రత్యేక తీర్మానాలు ఆమోదించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.
"నో హెల్మెట్ -- నో ఎంట్రీ" విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, ట్రాఫిక్ నియమాలను విధిగా పాటిస్తామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దుకుంటామని, గంజాయి అనే మహమ్మారిని తమ గ్రామాల్లోకి రానివ్వబోమని గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించడం సంతోషకరమని ఎస్పీ పేర్కొన్నారు.
ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.
గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్న ఎస్పీ గారు, గంజాయి విక్రయాలు లేదా సరఫరా గురించి 8712656999 నంబర్‌కు పక్కా సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.
అలాగే మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, వాహన నంబర్ ప్లేట్లలో మార్పులు చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.
ట్రాక్టర్ల వెనుక భాగంలో ఎరుపు రంగు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.
ఈ గ్రామసభలో రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, గూడూరు సి.ఐ విజయ్, ఎస్.ఐ గిరిధర్, ఎం.ఆర్.ఓ నాగభవాని, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా మండల ఉపసర్పంచుల ఆత్మీయ సమ్మేళనం.

**జిల్లా ఉప సర్పంచ్ల అధ్యక్షుడికి మండల ఉపసర్పంచ్ల అధ్యక్షుడికి సన్మానం.**

**జిల్లా ఉప సర్పంచ్ల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు నరేష్, రాజు.**

ఖానాపురం, జూన్ 10 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని మండల ఉప సర్పంచ్ల ఆత్మీయ సమ్మేళనంను జిల్లా ఉప సర్పంచ్ల అధ్యక్షుడు దండు నరేష్, జిల్లా ఉపసర్పంచ్ల ఉపాధ్యక్షుడు ఉప్పు రాజుల సమక్షంలో అంగరంగ వైభవంగా మండల ఉపసర్పంచుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించినట్లు ఉప సర్పంచ్ జిల్లా అధ్యక్షుడు, ఉప సర్పంచుల జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు. అనంతరం మండల ఉపసర్పంచ్ ల అధ్యక్షుడిగా కొనుకటి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం మండల ఉపసర్పంచ్ ల కమిటీని ఎనుకున్నారు. మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కొనుకటి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక సారయ్య, అధికార ప్రతినిధి మూడు సుభద్ర, ఉపాధ్యక్షులు సోగల ఉపేంద్ర, సింగు సుధాకర్, కోశాధికారి గౌడుగు రామ, సహాయ కార్యదర్శి భానోత్ శ్రీను, కార్యదర్శులు బానోత్ మల్లేష్, అన్నమనేని రవీందర్ రావు, గూగులోత్ మమతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు జిల్లా ఉప సర్పంచ్ల బాధ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా హెడ్ క్వార్టర్ సర్పంచ్ జన్మదిన వేడుకలు

ఖానాపురం, జూన్ 10 (వుదయం ప్రతినిధి):మండల హెడ్ క్వార్టర్ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ జన్మదిన వేడుకలను మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నాయకులు గొంది నాగేశ్వర్ రావు, తొట్ల వెంకన్న, దొబ్బెట ఉపేందర్, గొంది నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

- బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.
- ఉపసర్పంచ్ దంపతుల కుమార్తెకు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్.
- సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు.

ఖానాపురం, జూన్ 10 (వుదయం ప్రతినిధి):ప్రవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు తెలిపారు. మండలంలోని మంగళవారపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వతీ రావు అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎంపీఓ సునీల్ కుమార్ రాజు పాల్గొన్నారు. ప్రజా పాలన గ్రామసభలో గ్రామ ఉపసర్పంచ్ భూషబోయిన రాజు సంధ్యారాణి దంపతుల కుమార్తె భూషబోయిన తనివికను ఒకటవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి సమక్షంలో ఉప సర్పంచ్ దంపతులు కుమార్తె అడ్మిషన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అధికారులు గ్రామస్తులు తోడ్పాటు అందించాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఏడు అంశాలపై గ్రామ సభలో గ్రామస్తులకు వివరించారు. గ్రామ సభను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గ్రామంలోని బడి పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ బడిలో చేర్పించిన పిల్లలందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం పోషకాలతో కూడిన రుచికరమైన భోజనము విద్యార్థులకు విశాలమైన అన్ని అంగులతో కూడిన తరగతి గదులు అనుభవగ్యులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అర్థమై రీతిలో విద్యాను బోధిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ జిల్లా కలెక్టర్ విద్యాశాఖ డీఈవో ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ సభ ద్వారా ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పాలకవర్గం గ్రామస్తులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలి
- బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి జూన్ 10(వుదయం విలేకరి) జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, వివరాలను నిరంతరం అప్డేట్ చేయాలని తెలిపారు. వ్యవస్థలో అందుబాటులో ఉన్న అన్ని ఫీచర్లను సమర్థవంతంగా వినియోగించి పారదర్శకత, సమాచార సమన్వయంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయి పోలీసింగ్ను మరింత బలోపేతం చేస్తూ, విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 10: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, మహిళల ఆరోగ్యం, బాలికల విద్య, రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి వంటి అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. రుతుపవనాల రాక ఆలస్యం కావచ్చునే అంచనాల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంట మార్పిడిని అనుసరించాలని కోరారు. తక్కువ నీటితో సాగు చేయగల జొన్నలు, మినుములు, పత్తి, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదంతో పాటు నేల సారాన్ని పెంచే సూక్ష్మజీవులు నశిస్తాయని పేర్కొన్నారు. అటువంటి చర్యలకు పాల్పడితే జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. అధిక రసాయనాలు కలిగిన ఎరువులను ఇళ్లలో నిల్వ ఉంచరాదని, ఎరువులు వినియోగించే సమయంలో మాస్కులు, గ్లౌజులు ధరించాలని సూచించారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చిన కలెక్టర్, ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. తడి, పొడి చెత్తతో పాటు బయోవేస్ట్, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా రీసైక్లింగ్కు అవకాశం కలుగుతుందని, గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని వివరించారు. వర్షాకాలంలో దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టి డయేరియా వంటి వ్యాధులను నివారించేందుకు పరిశుభ్రత పాటించాలని సూచించారు. మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ పర్యావరణహిత శానిటరీ ప్యాడ్ల వినియోగాన్ని ప్రోత్సహించారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజ పురోగతికి దోహదపడాలని అన్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో బాలికలు 500కు పైగా మార్కులు సాధించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై కూడా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలో గ్రామ సర్పంచ్ దశరథం, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఎమ్మార్వో విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జ్ఞానసంపదకు సంస్కృతభాష మూలాధారం!

– లెఫ్టినెంట్ ప్రొ. చంద్రమౌళి



హనుమకొండ టౌన్, జూన్ 10 (వుదయం ప్రతినిధి) : కేంద్ర సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురితమైన సంస్కృత గ్రంథాలను బుధవారం పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు బహుకరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుడు వేదాంతం హరికుమార్ ఈ గ్రంథాలను పింగళి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూభారతీయ జ్ఞానసంపదకు సంస్కృతభాష మూలాధారం అని పేర్కొన్నారు. కేంద్ర సంస్కృత అకాడమీ రూపొందించిన ఈ గ్రంథాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సంస్కృతభాషపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సాహిత్య వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. వేదాంతం హరికుమార్ మాట్లాడుతూ సంస్కృత భాష ప్రాచీన భారతీయ విజ్ఞానానికి నిలయమని, విద్యార్థుల్లో సంస్కృత అధ్యయనంపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# పి హెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్వో డాక్టర్ రామ్ కుమార్



కాజీపేట, జూన్ 10 (వుదయం ప్రతినిధి) : కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అవుట్ పేషంట్ విభాగం ,ల్యాబ్ ,లేబర్ రూమ్(ప్రసవ గది) లను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఓపిక సేవలను ఇంకా మెరుగుపరచాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు కాకపోవడానికి గల కారణాలను వైద్యాధికారి మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పిహెచ్సికి ఆరు కిలోమీటర్ల పరిధిలోనే ప్రధాన ఆసుపత్రులు అందుబాటులో ఉండటంవల్ల ఇక్కడికి రావడం లేదని తెలియజేయగా కనీసం మూడు కిలోమీటర్ల దూరంలోని ప్రజలకు తగిన అవగాహన కలిగించి వారిని పీహెచ్సీలో ప్రసవానికి ప్రోత్సహించాలన్నారు. అలాగే నేచురుపతి డిస్పెన్సరీని ఆయన సందర్శించి ప్రతిరోజు కనీసం ఒక గంట సేపు పీహెచ్సీకి వచ్చే మొదటి త్రైమాసికం గర్భిణీ స్త్రీలకు సులువైనటువంటి వ్యాయామాలు నేర్పించాలని, అలాగే బిపి ,షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా వారు చేయగలిగిన సులువైన ఎక్సర్సైజులను నేర్పించాలని శిక్షకునికి సూచించారు .వీటివలన వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి విధానం అలవాటు అవుతుందన్నారు. 30 సంవత్సరంలో పైబడిన 30,721 మంది కి స్క్రీనింగ్ కు నిర్వహించవలసి ఉండగా 15.167 మందికి పరీక్షలు చేశామని తెలుపగా మిగతా వారందరినీ కూడా పరీక్షించి ప్రభుత్వ మందులు వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతి రిపోర్టును ఆయన తనిఖీ చేసి కొన్ని పారామీటర్స్ లో వెనుకబడి ఉండడం గమనించి మళ్లీ తనిఖీకి వచ్చేలోపు పూర్తిస్థాయి లక్ష్యాలను సాధించాలని సూచించారు. అక్కడ ఉన్నటువంటి సిబ్బందిని ఒక్కొక్కరిని వారి యొక్క విధులను మరియు వారు చేసినటువంటి పనిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి స్థానిక వైద్యాధికారి ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ అలాగే ఎమ్మెల్ హెచ్ పి డాక్టర్ ఇర్ఫాన్ సిబ్బంది పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ వేములపల్లి



ఖానాపురం, జూన్ 10 (వుదయం ప్రతినిధి): మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు తాళ్లపల్లి కవితకమలాకర్ దంపతుల కుమార్తె తాళ్లపెల్లి అక్షిత వస్త్ర అలంకరణకు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై చిన్నారిని పుష్ప అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు, ఉప సర్పంచ్ భూషబోయిన రాజుయాదవ్, వార్డు సభ్యుడు గుండ్లపల్లి విజయ్, మాజీ ఉప సర్పంచ్ దొబ్బేట ఉపేందర్, నెల్లికుదురు గౌడ సంఘం అధ్యక్షుడు బంధారపు సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి లచ్చయ్య, తొట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లేఔట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహణ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేఔట్ల అభివృద్ధి చేపట్టాలి.

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 10. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం లేఔట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిపాదిత లేఔట్లు, అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు, మౌలిక సదుపాయాల కల్పన, నిబంధనల అమలు తదితర అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ లేఔట్ల అభివృద్ధి పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేలా ప్రణాళికాబద్ధంగా లేఔట్ల అభివృద్ధి చేపట్టాలని ఆదేశించారు. లేఔట్ల అనుమతుల ప్రక్రియలో పారదర్శకత పాటించడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీంద్రారెడ్డేకర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఏడి ల్యాండ్ సర్వే అధికారి, డీటీసీపీ అధికారులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం, జూన్ 10 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు షేక్ చాంద్ పాషా అలీమా కుమారుడి వివాహ రిసెప్షన్ కు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు హాజరై నూతన వధూవరులు షేక్ మల్సూర్ షేక్ గౌస్యలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే లాల్ పాషా, వార్డు సభ్యుడు చలిగంటి మల్లికార్జున్, నాయకుడు దేవినేని వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గా నల్ల కిరణ్ నియామకం



హసన్ పర్తి జూన్10 (వుదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లా హసన్ పర్తి కి చెందిన నల్ల కిరణ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గా నియామకమం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్ యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.., తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్ యాదవ్, హనుమ కొండ జిల్లా అధ్యక్షులు చిలువేరు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల జ్ఞానేశ్వర్, దీకొండ బిక్షపతి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సమయంలో పలు ఉద్యమకారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసినందుకు గాను తనను గుర్తించి హనుమకొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడుగా తనను నియమించినందుకు తెలంగాణ ఉద్యమాభి వందనాలు తెలియజేస్తూ తనకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టియూఎఫ్ ఉద్యమ నాయకులకు మరియు తన తోటి ఉద్యమాభికారులకు ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ఉద్యమ వందనాలు తెలియజేశారు.

# సర్కారు బడికే మన పిల్లలు!

- బంగారుగడ్డలో జోరుగా 'బడిబాట' ప్రచారం
- ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించిన సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ మహబూబ్ అలీ
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



చండూరు, జూన్ 10 (వుదయం):ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని బంగారుగడ్డ గ్రామ సర్పంచ్ శ్రీమతి బోయపల్లి సునీత శ్రీనివాస్, ఉపసర్పంచ్ మహబూబ్ అలీ పిలుపునిచ్చారు. చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలపై ముమ్మర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సర్పంచ్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం నేరుగా ఉపాధి హామీ పనుల ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. గ్రామంలోని విద్యార్థులందరినీ బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన బోధన అందుతుందన్నారు. డిజిటల్ విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని గ్రామస్తులంతా వినియోగించుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల చొరవపై గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తమ పిల్లలను సర్కారు బడిలోనే చేర్పిస్తామని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర ప్రచార కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేలంగిని మేరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీ కోటి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్య ఎదురైతే నా దృష్టికి తీసుకురండి

## డీసీపీ అంకిత్ ఇటుకాలపల్లి గ్రామ సభలో హామీ



నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 10. గ్రామాల్లో శాంతి భద్రతల సమస్య తీరితే అంతటా అది క్రమక్రమంగా ప్రభావం చూపిస్తుందని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు అనూహ్యంగా డీసీపీ హాజరయ్యారు. గ్రామ స్థాయిలో ఏర్పడే శాంతి భద్రతల సమస్యలు, సైబర్ ఫ్రాడ్ తదితర సమస్యలు తన దృష్టికి సైతం తీసుకురావచ్చని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సివిలియన్ కి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతీ పోలీస్ కర్తవ్యం అన్నారు. ఎస్సై అరుణ్, సీఐ శ్రీనివాస్ దైనందిన జీవితంలో ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన నియమాలను, నిబంధనలను వివరించారు. ఇంటి నుండి వాహనాలపై బయలుదేరిన వాళ్ళు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని "అరైవ్ – అలైవ్" గురించి వివరించారు. అనంతరం ఇటుకాలపల్లి గ్రామ సభలో సర్పంచ్ వెరుగు సుమలత శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలన్న ఆశయంతో ఉన్నట్లు తెలిపారు. తమకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మార్వో రవి చంద్రారెడ్డి సహా ఇతర శాఖల అధికారులతో గ్రామస్తుల సమక్షంలో చర్చించారు. ప్రజల సూచనలు, సలహాలు తీసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూస్తానని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# మొక్కలు నాటి మత్తు రహిత సమాజం కోసం పిలుపు.



మధిర జూన్ 10, వుదయం ప్రతినిధి: షేర్ చేయూత మత్తు పదార్థాల పునరావాస కేంద్రంలో ప్రజా పాలన, పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ రమేష్ మరియు ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రవి ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తుంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే ఈగల్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ యెన్నం కోటేశ్వరరావు, దోర్నాల రవి,కృష్ణ,షేర్ సంస్థ సిబ్బంది, జీలుగుమాడు గ్రామ పెద్దలు పునరావాస కేంద్రంలోని సభ్యులు పాల్గొన్నారు.

# పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖ్ గ్రామంలో రోడ్డు భద్రత గ్రామసభ నిర్వహణ





యాదాద్రి భువనగిరిజూన్ 10, వుదయం ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారి శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి మార్గదర్శకత్వంలో పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖ్ గ్రామంలో రోడ్డు భద్రత గ్రామసభ ఘనంగా నిర్వహించబడింది. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం, ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ శ్రీమతి అభిలాషా బిస్త్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారా చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్లపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ పరిమితుల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణనష్టానికే కాకుండా కుటుంబాలకు, సమాజానికి తీవ్ర విషాదాన్ని మిగులుస్తాయని తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు.

గ్రామసభలో పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాలకు దారితీసే అంశాలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, పాదచారుల భద్రత, వాహనాల నిర్వహణ, రోడ్డు సూచికల పాటింపు వంటి విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ వినోద్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా





యాదాద్రి భువనగిరిజూన్ 10, వుదయం ప్రతినిధి:పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మధ్యతరగతి పేదల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

పెంచిన నిత్యవసర వ్యవస్థలు తగ్గించాలని డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధర తగ్గించాలని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోకు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో నిరుద్యోగ విద్యార్థులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వ్యవసాయ కూలీలు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఈ ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి వాళ్లను కొమ్ముకాస్తుందని సామాన్య ప్రజా సమస్యలు పరిష్కరించకుండా దేశంలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో మేము ఎటువంటి ధరలు పెంచమని ప్రజలకు మాటిచ్చి ఎన్నికల అయిపోగానే విపరీతమైన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి పేద ప్రజల యొక్క నడ్డి విడిచి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు తక్షణమే ఇచ్చిన రేట్లను తగ్గించకపోతే ప్రజలు భారతీయ జనతా పార్టీకి భారతీయ జనతా పార్టీ తగిన గుణపాఠం చెప్తారని అన్నారు ధర్నా అనంతరం అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన అయినది ఈ కార్యక్రమాలు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ బండి జంగమ్మ చెక్క వెంకటేష్ కొల్లూరి రాజయ్య ఉప్పల ముత్యాలు బచ్చనగోని గాలయ్య చిగుళ్ల లింగం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ మండల కార్యదర్శి దాసరిలక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల సోమన్ బాబు జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు భుషపాక నరసింహ వర్కింగ్ ప్రెసిడెంట్ కలకొండ సంజీవ జిల్లా సమితి సభ్యులు చాపల అంజయ్య అనెపు వెంకట్ గాదగాని మాణిక్యం కలిపెల్లి మహేందర్ ఉట్కూరి నరసింహ సిలువేరు దుర్గయ్య ఇంజ హేమలత అన్యమైన వెంకటేష్ కాశపాక దయాకర్ మూలపోచయ్య మాటూరు జానమ్మ ఆరె పుష్ప వనకుంట్ల నరసమ్మ పిట్టల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు మండలం గోలన్ కొండ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



యాదాద్రి భువనగిరిజూన్ 10, వుదయం ప్రతినిధి:గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆర్‌బీఎస్‌కే (=దీూఖ) కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. పిల్లలకు ఏయే పరీక్షలు నిర్వహిస్తున్నారు, పరీక్షల అనంతరం అవసరమైన చికిత్సలు ఎలా అందిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న పిల్లలు ఉన్నవాటి తల్లిదండ్రులు, వారు పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడానికి ప్రతి నెలా తప్పనిసరిగా వారి ఎత్తు , బరువు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తదనుగుణంగా పిల్లల ఎదుగుదల స్థితి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. అలాగే చిన్నారుల తల్లులు కూడా క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల ఎదుగుదల, ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణ దశలో నిలిచిపోయిన నూతన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. ఇంకా పూర్తి కావాల్సిన పనులను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకోని భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. పాఠశాలలో నిర్మాణం పూర్తయి ప్రారంభించని డైనింగ్ హాల్ ను , నూతన తరగతి గదులను పరిశీలించి ప్రారంభించకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకొని పెండింగ్ లో ఇంకనూ ఏమైనా పనులు ఉంటే త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు చేపడుతామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలో బడి బాట కార్యక్రమం చేపట్టారా అని అడిగి తెలుసుకొని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను, బోధన, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత శాతం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలన్నారు.బి అనంతరం గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారు, అందులో ఎంత మంది ఆశాలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు ఓ .పి కు ఎంత మంది వస్తున్నారని రిజిస్టర్ ను పరిశీలించారు.

సబ్ సెంటర్ లో ఏ సమస్యల టెస్టులు చేస్తుంటారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్.సి.డి ఎంత అని అడిగి తెలుసుకొని .క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలని ట్రాక్ చేస్తున్నారా , ప్రతి నెల చెకప్ వైద్య పరీక్షలకు వస్తున్నారా లేదా అని, ప్రభుత్వ ఆసుపత్రి లలో డెలివరీ ఎన్ని జరుగుతున్నాయి అందులో నార్మల్ డెలివరీలు ఎన్ని జరుగుతున్నాయని అడిగి తెలుసుకుని నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలన్నారు. ఆశాలు, ఆయాలు తరచూ గర్భిణీ స్త్రీలతో ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన సేవకు అండగా నిలిచిన భక్తుడు

## స్వామివారి అన్నదాన నిధికి రూ.1,00,116 విరాళం అందజేసిన అడవి వెంకట శేష చలపతి రావు



**భద్రాచలం, 10/06/26, వుదయం ప్రతినిధి**

భక్తి, దాతృత్వం, సేవాభావానికి ప్రతీకగా నిలిచే అన్నదాన కార్యక్రమానికి భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ భక్తుడు శ్రీ అడవి వెంకట శేష చలపతి రావు తన వంతు సహకారంగా లిరూ.1,00,116/–లిలను విరాళంగా అందజేసి ఆదర్శంగా నిలిచారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి సన్నిధిలో నిర్వహించబడుతున్న అన్నదాన సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. భద్రాచలంలోని ఎంప్లాయిస్ కాలనీ, ఓల్డ్ చారి మోటార్స్ సమీపంలో నివాసముంటున్న శ్రీ చలపతి రావు, స్వామివారిపై ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలతో ఈ విరాళాన్ని సమర్పించారు. దైవ సేవలో భాగస్వాములు కావడం ప్రతి భక్తుని కర్తవ్యమని, ముఖ్యంగా ఆకలితో వచ్చే భక్తులకు అన్నదానం చేయడం అత్యున్నత పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివస్తుంటారు. అటువంటి భక్తులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించేందుకు ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి భక్తుల విరాళాలు కీలకంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీ చలపతి రావు అందించిన విరాళం అన్నదాన సేవకు మరింత బలాన్నిచ్చేలా ఉందని ఆలయ వర్గాలు అభిప్రాయపడ్డాయి. భారతీయ సంస్కృతిలో అన్నదానానికి అత్యున్నత స్థానం ఉంది. "అన్నదానం పరమదానం" అనే నానుడికి అనుగుణంగా ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవ సేవతో పాటు మాధవ సేవ చేసినట్లవుతుందని పండితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన నిధికి విరాళాలు అందించడం అభినందనీయమని తెలిపారు.

శ్రీ సీతారామచంద్రస్వామివారి సన్నిధిలో జరిగే అన్నదాన కార్యక్రమం కేవలం భోజనం అందించే కార్యక్రమం మాత్రమే కాకుండా, భక్తుల మధ్య సేవాభావాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక యజ్ఞంగా మారిందన్నారు. ఈ సేవలో భాగస్వాములవుతున్న దాతలు భక్తి, దాతృత్వం మరియు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ అడవి వెంకట శేష చలపతి రావు అందించిన ఈ విరాళం ద్వారా అనేక మంది భక్తులకు అన్నప్రసాదం అందే అవకాశం కలుగుతుందని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆలయ అధికారులు కోరారు. సమాజంలో సేవా దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు శ్రీ చలపతి రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, స్వామివారి దివ్య ఆశీస్సులు ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి క్షేత్ర మహిమను విశ్వవ్యాప్తంగా చాటిచెప్పే కార్యక్రమాలలో అన్నదాన సేవ ఒక ముఖ్యమైనది. ఈ సేవ నిరంతరాయంగా కొనసాగేందుకు భక్తుల విరాళాలు ఎంతో తోడ్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీ అడవి వెంకట శేష చలపతి రావు చేసిన రూ.1,00,116 విరాళం భక్తి, సేవాభావం, దాతృత్వానికి చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచిపోనుంది.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో వార్డు సభ



నల్గొండ, జూన్ 10: నల్గొండ పట్టణంలోని 11వ డివిజన్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ వార్డులోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వార్డు అధికారి జ్యోతి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వార్డు సభలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని వార్డుకు సంబంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల పరిశీలన

## నవంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ జూన్ 10 (వుదయం) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద రూ.1,648 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అండర్‌గ్రౌండ్ పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, కృష్ణా నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 16 మెగావాట్ల సామర్థ్యం గల నాలుగు మోటార్లతో నీటిని ఎత్తిపోసి మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని 23 గ్రామాల పరిధిలో 53 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన 19,295 కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని, ప్రాజెక్టు కోసం సేకరించిన 191 ఎకరాల భూములకు రూ.56 కోట్ల పరిహారం చెల్లించామని చెప్పారు. పనులను వేగవంతం చేసి నవంబర్ నాటికి పూర్తి చేయాలని గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం



చండూరు, గట్టుప్పల్, జూన్ 10 (వుదయం): రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా గట్టుప్పల్ మండల రైతు వేదికలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థులను గుర్తించడం సులభమవడంతో పాటు ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గట్టుప్పల్, షేర్‌గూడెం గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీసులు కోరారు.



# క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

మేళ్లచెరువు/ హుజూర్నగర్ జూన్ 10 (వుదయం ప్రతినిధి): ఈరోజు మేళ్లచెరువు మండల పరిధిలోని కందిబండ గ్రామం హై స్కూల్ ఆవరణలో నిక్షయ్ శివిర్ ఎక్స్రే క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ప్రచారం అనేది భారత దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయడానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమమన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్ష, ఎక్స్రే పరీక్ష, సైట్ టీబి ఇంజక్షన్ ద్వారా పరీక్ష నిర్వహించి రోగులను త్వరితంగా గుర్తించడం సకాలంలో వారికి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ ఎం. వెంకటరమణ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు , పంచాయతీ కార్యదర్శి నంది రెడ్డి సిసింద్రీ, ఎం ఎల్ హెచ్ పి దివ్య, శ్రీలక్ష్మి, విజయ, ఏఎన్ఎం లక్ష్మి , మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చండూరు, జూన్ 10 (వుదయం): మునుగోడు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం చండూరు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటి వీరేశం మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే నిరంతర పోరాట యోధుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సేవే పరమావధిగా మునుగోడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఆయన స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపును అందుకుని, మనోహర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, అనేపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పేర్ల గణేష్, మండల నాయకులు ధోటి కిరణ్, గొల్లూరి వెంకన్న, భూతరాజు రాజశేఖర్, భూతరాజు వేణు, నర్సింహ తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువే జీవితాలను మార్చే శక్తి -- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, జూన్ 10: విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువు జీవితాలను పూర్తిగా మార్చగలదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలోని 3.5 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. బుధవారం నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి, జూలై 1 నాటికి అన్ని సౌకర్యాలతో గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తిప్పర్తి జూనియర్ కళాశాల భవన పనులను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, గత ఏడాది తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఒక్కోటి రూ.6 కోట్లతో ఆధునిక సౌకర్యాల జూనియర్ కళాశాల భవనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా నల్గొండకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంతో పాటు బీఫార్మసీ, లా కోర్సులను తీసుకువచ్చామని చెప్పారు. భవిష్యత్తులో ఇంటర్ కళాశాలల్లో కంప్యూటర్ విద్యతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) శిక్షణను కూడా అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత చదువును మధ్యలో నిలిపివేయకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని సూచించారు.

తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన 100 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను జూలై 1న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లబ్ధిదారులకు గృహప్రవేశం సందర్భంగా ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి ప్రకటించారు. నల్గొండ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వెనుక నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రతి మండలంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇటీవల మహిళా సంఘాలకు రూ.500 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు వెళ్లే రోడ్డుకు మరమత్తులు



చర్ల జూన్ 10.06.2026(వుదయం ప్రతినిధి) చర్ల నుండి దోసిళ్ళపల్లి, తాలిపేరు ప్రాజెక్టు మీదుగా ప్రయాణించే వాహనదారులకు మంచి రోజులు వచ్చాయి. దోసిళ్ళపల్లి గ్రామ శివారు నుండి ప్రాజెక్టు వరకుగతుకులు గుంటలు పడి ఉన్న రహదారిని లక్ష్మీ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గం చొరవతో మరమ్మత్తులు చేస్తున్నారు. బుధవారం సర్పంచ్ పూనెం జోగ మహాలక్ష్మి వార్డు సభ్యులతో కలిసి దగ్గరుండి మరమ్మత్తు పనులను చేపించారు. గోతులలో కంకరను నింపి చదును చేయించారు. మండల పరిధిలోని పెద్దమిడిసిలేరు, రాలాపురం తిప్పాపురం, చెన్నాపురం గ్రామాలతో పాటు చత్తీస్గడ్ రాష్ట్రానికి వెళ్లేందుకు కూడా ఈ మార్గంగుండానే ఎక్కువగా ప్రయాణిస్తారని, ఇన్నాళ్లు ఇబ్బందులు పడ్డ వాహనదారులకు ఈ మరమ్మత్తులు కాస్త ఉపశమనం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూనెం సంతోషి, వార్డు సభ్యులు బీరబోయిన శేఖర్, కణితి అన్నపూర్ణ, తడికల శివకుమార్, కణితి విజయ కుమార్, పంచాయతీరాజ్ జై వాసు దేవరాజ్, కాంగ్రెస్ నాయకులు పూనెం రామారావు, కణితి శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో నల్గొండ జిల్లాను అభివృద్ధి చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, జూన్ 10: నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం కావాలనే లక్ష్యంతో ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు, ఎస్ఎల్‌బీసీ సొరంగం వంటి కీలక పనులు చేపట్టినట్లు తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నార్కెట్‌పల్లి మండలం కొండపాకోనిగూడెంలో ఓ రైతు పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు నిలిచిపోయిన విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, రైతుకు నష్టపరిహారం మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కొండపాకోనిగూడెం చెరువు నిండితే దోమలపల్లి చెరువుతో పాటు ఇతర చెరువులు కూడా నిండే అవకాశం ఉండి, మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరిగిందని చెప్పారు. అయితే రైతులు ప్రతి సీజన్‌లో వరిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడి అంశంపై అధికారులు, మహిళా సంఘాలు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రహదారుల అభివృద్ధిపై సమీక్ష సందర్భంగా నార్కెట్‌పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన భూసేకరణ చెల్లింపులు పూర్తి చేసి అవసరమైన అనుమతులు జారీ చేయాలని సూచించారు. పనుల వేగవంతానికి కలెక్టర్ వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్ రెడ్డి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య, పౌర సరఫరాల డీఎం రాంపతి నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ఈడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

సూర్యాపేట జూన్: 10వుదయం ప్రతినిధిసూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరంలో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ -- సూర్యాపేట జిల్లా కమిటీ (టి డబ్ల్యూ జె ఎఫ్) కోరింది. ఈ మేరకు టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఐఏఎస్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు, విద్యా హక్కు అందుబాటులో ఉండేందుకు ఈ రాయితీ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ కోరింది.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ -- సూర్యాపేట జిల్లా కమిటీ

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ, జూన్ 10: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మండల కాంప్లెక్స్ భవనాల పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చెరువుపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాడుగులపల్లి మండల అభివృద్ధికి రహదారులు, విద్యుత్, గృహ నిర్మాణ రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రూ.6 కోట్లతో డబుల్ రోడ్డు, ఎల్లమ్మగూడెం, దాచారం ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. మాడుగులపల్లి--మర్రిగూడ డబుల్ రోడ్డు, రూ.60 కోట్లతో కోనేటిపురం డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో హ్యామ్ రోడ్లు, మరో రూ.7 వేల కోట్లతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, 3.5 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. కనగల్, తిప్పర్తి జూనియర్ కళాశాలలను మోడల్ విద్యాసంస్థలుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. చెరువుపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రతి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు బస్సులు, వడ్డీ లేని రుణాలు అందజేస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. చెరువుపల్లి గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని, అవసరమైతే మరో 50 ఇళు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సైదులు, సర్పంచ్ సైదిరెడ్డి, సంపత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి

## మంత్రి తుమ్మలకు ఆహ్వానం



దమ్మపేట జూన్ 9 (వుదయం ప్రతినిధి ): ఈనెల 12న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధుల అభినందన కార్యక్రమానికి రావాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు... ఆహ్వానం

ఈ నెల 12వ తేదీన హైదరాబాద్లోని చంపాపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు అభినందన సత్కారం మరియు ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, దారా రమేష్ తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు నేడు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్, అటవీ శాఖ మరియు పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యక్రమం మరియు మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ శ్రీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ శ్రీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని వారు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు మరియు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, గంజాయి వినియోగదారులు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు

## ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలి

మంథని, జూన్ 10 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలని, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఆడెపు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్)లో భాగంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల పరిశీలన

## నవంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ జూన్ 10 (వుదయం) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద రూ.1,648 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అండర్‌గ్రౌండ్ పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, కృష్ణా నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 16 మెగావాట్ల సామర్థ్యం గల నాలుగు మోటార్లతో నీటిని ఎత్తిపోసి మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని 23 గ్రామాల పరిధిలో 53 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన 19,295 కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని, ప్రాజెక్టు కోసం సేకరించిన 191 ఎకరాల భూములకు రూ.56 కోట్ల పరిహారం చెల్లించామని చెప్పారు. పనులను వేగవంతం చేసి నవంబర్ నాటికి పూర్తి చేయాలని గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చండూరు, జూన్ 10 (వుదయం): మునుగోడు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం చండూరు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటి వీరేశం మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే నిరంతర పోరాట యోధుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సేవే పరమావధిగా మునుగోడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఆయన స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపును అందుకుని, మనోహర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, అనేపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పేర్ల గణేష్, మండల నాయకులు ధోటి కిరణ్, గొల్లూరి వెంకన్న, భూతరాజు రాజశేఖర్, భూతరాజు వేణు, నర్సింహ తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో నల్గొండ జిల్లాను అభివృద్ధి చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, జూన్ 10: నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం కావాలనే లక్ష్యంతో ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు, ఎస్ఎల్‌బీసీ సొరంగం వంటి కీలక పనులు చేపట్టినట్లు తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నార్కెట్‌పల్లి మండలం కొండపాకోనిగూడెంలో ఓ రైతు పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు నిలిచిపోయిన విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, రైతుకు నష్టపరిహారం మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కొండపాకోనిగూడెం చెరువు నిండితే దోమలపల్లి చెరువుతో పాటు ఇతర చెరువులు కూడా నిండే అవకాశం ఉండి, మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరిగిందని చెప్పారు. అయితే రైతులు ప్రతి సీజన్‌లో వరిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడి అంశంపై అధికారులు, మహిళా సంఘాలు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రహదారుల అభివృద్ధిపై సమీక్ష సందర్భంగా నార్కెట్‌పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన భూసేకరణ చెల్లింపులు పూర్తి చేసి అవసరమైన అనుమతులు జారీ చేయాలని సూచించారు. పనుల వేగవంతానికి కలెక్టర్ వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్ రెడ్డి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య, పౌర సరఫరాల డీఎం రాంపతి నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి

## మంత్రి తుమ్మలకు ఆహ్వానం



దమ్మపేట జూన్ 9 (వుదయం ప్రతినిధి ): ఈనెల 12న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధుల అభినందన కార్యక్రమానికి రావాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు... ఆహ్వానం

ఈ నెల 12వ తేదీన హైదరాబాద్లోని చంపాపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు అభినందన సత్కారం మరియు ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, దారా రమేష్ తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.

# గట్టుప్పల్‌లో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం



చండూరు, గట్టుప్పల్, జూన్ 10 (వుదయం): రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా గట్టుప్పల్ మండల రైతు వేదికలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్–అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థులను గుర్తించడం సులభమవడంతో పాటు ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గట్టుప్పల్, షేర్‌గూడెం గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీసులు కోరారు.

# చదువే జీవితాలను మార్చే శక్తి -- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, జూన్ 10: విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువు జీవితాలను పూర్తిగా మార్చగలదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలోని 3.5 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. బుధవారం నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి, జూలై 1 నాటికి అన్ని సౌకర్యాలతో గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తిప్పర్తి జూనియర్ కళాశాల భవన పనులను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, గత ఏడాది తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఒక్కోటి రూ.6 కోట్లతో ఆధునిక సౌకర్యాల జూనియర్ కళాశాల భవనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా నల్గొండకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంతో పాటు బీఫార్మసీ, లా కోర్సులను తీసుకువచ్చామని చెప్పారు. భవిష్యత్తులో ఇంటర్ కళాశాలల్లో కంప్యూటర్ విద్యతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) శిక్షణను కూడా అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత చదువును మధ్యలో నిలిపివేయకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని సూచించారు.

తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన 100 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను జూలై 1న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లబ్ధిదారులకు గృహప్రవేశం సందర్భంగా ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి ప్రకటించారు. నల్గొండ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వెనుక నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రతి మండలంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇటీవల మహిళా సంఘాలకు రూ.500 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

సూర్యాపేట జూన్: 10వుదయం ప్రతినిధిసూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరంలో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ -- సూర్యాపేట జిల్లా కమిటీ (టి డబ్ల్యూ జె ఎఫ్) కోరింది. ఈ మేరకు టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఐఏఎస్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు, విద్యా హక్కు అందుబాటులో ఉండేందుకు ఈ రాయితీ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ కోరింది.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ -- సూర్యాపేట జిల్లా కమిటీ

# మత్తు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు నేడు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్, అటవీ శాఖ మరియు పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యక్రమం మరియు మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ శ్రీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ శ్రీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని వారు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు మరియు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, గంజాయి వినియోగదారులు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

మేళ్లచెరువు/ హుజూర్నగర్ జూన్ 10 (వుదయం ప్రతినిధి): ఈరోజు మేళ్లచెరువు మండల పరిధిలోని కందిబండ గ్రామం హై స్కూల్ ఆవరణలో నిక్షయ్ శివిర్ ఎక్స్రే క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ప్రచారం అనేది భారత దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయడానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమమన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్ష, ఎక్స్రే పరీక్ష, సైట్ టీబి ఇంజక్షన్ ద్వారా పరీక్ష నిర్వహించి రోగులను త్వరితంగా గుర్తించడం సకాలంలో వారికి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ ఎం. వెంకటరమణ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు , పంచాయతీ కార్యదర్శి నంది రెడ్డి సిసింద్రీ, ఎం ఎల్ హెచ్ పి దివ్య, శ్రీలక్ష్మి, విజయ, ఏఎన్ఎం లక్ష్మి , మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు వెళ్లే రోడ్డుకు మరమత్తులు



చర్ల జూన్ 10.06.2026(వుదయం ప్రతినిధి) చర్ల నుండి దోసిళ్ళపల్లి, తాలిపేరు ప్రాజెక్టు మీదుగా ప్రయాణించే వాహనదారులకు మంచి రోజులు వచ్చాయి. దోసిళ్ళపల్లి గ్రామ శివారు నుండి ప్రాజెక్టు వరకుగతుకులు గుంటలు పడి ఉన్న రహదారిని లక్ష్మీ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గం చొరవతో మరమ్మత్తులు చేస్తున్నారు. బుధవారం సర్పంచ్ పూనెం జోగ మహాలక్ష్మి వార్డు సభ్యులతో కలిసి దగ్గరుండి మరమ్మత్తు పనులను చేపించారు. గోతులలో కంకరను నింపి చదును చేయించారు. మండల పరిధిలోని పెద్దమిడిసిలేరు, రాలాపురం తిప్పాపురం, చెన్నాపురం గ్రామాలతో పాటు చత్తీస్గఢ్ రాష్ట్రానికి వెళ్లేందుకు కూడా ఈ మార్గంగుండానే ఎక్కువగా ప్రయాణిస్తారని, ఇన్నాళ్లు ఇబ్బందులు పడ్డ వాహనదారులకు ఈ మరమ్మత్తులు కాస్త ఉపశమనం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూనెం సంతోషి, వార్డు సభ్యులు బీరబోయిన శేఖర్, కణితి అన్నపూర్ణ, తడికల శివకుమార్, కణితి విజయ కుమార్, పంచాయతీరాజ్ జై వాసు దేవరాజ్, కాంగ్రెస్ నాయకులు పూనెం రామారావు, కణితి శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ, జూన్ 10: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మండల కాంప్లెక్స్ భవనాల పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చెరువుపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాడుగులపల్లి మండల అభివృద్ధికి రహదారులు, విద్యుత్, గృహ నిర్మాణ రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రూ.6 కోట్లతో డబుల్ రోడ్డు, ఎల్లమ్మగూడెం, దాచారం ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. మాడుగులపల్లి--మర్రిగూడ డబుల్ రోడ్డు, రూ.60 కోట్లతో కోనేటిపురం డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో హ్యామ్ రోడ్లు, మరో రూ.7 వేల కోట్లతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, 3.5 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. కనగల్, తిప్పర్తి జూనియర్ కళాశాలలను మోడల్ విద్యాసంస్థలుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. చెరువుపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రతి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు బస్సులు, వడ్డీ లేని రుణాలు అందజేస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. చెరువుపల్లి గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని, అవసరమైతే మరో 50 ఇళు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సైదులు, సర్పంచ్ సైదిరెడ్డి, సంపత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు

## ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలి

మంథని, జూన్ 10 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలని, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఆడెపు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్)లో భాగంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు.

# నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూన్ 10 నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది మరియు హృదయ భవన్ లో బాలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై లాఠీలు తూటాలకు ఎదుర్కొని పోరాడిన నేత తెలంగాణ విద్యార్థి నాయకుడిగా ఆయన ఉద్యమాలు పోరాటం చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు అలాంటి నాయకుడు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు 2029లో సాదరణ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవి చేపట్టాలని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో బోడ స్వామి జిల్లా పెల్లి పరమేష్, ఎరుపుల శ్రవణ్, ఏళ్ల రవీందర్ రెడ్డి, ముంతాజ్ అలీ, పగిళ్ల రాజు, ఇద భాస్కర్, తాడూరి శ్రీనివాస్, శరత్,జశ్వంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు

# యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతం -- మొక్కలతో ఆరోగ్యకర జీవన సందేశం:డీఎస్పీ ప్రసన్నకుమార్

సూర్యాపేట జూన్: 10వుదయం ప్రతినిధిసమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించే లక్ష్యంతో, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ, తెలంగాణ ఈగల్ టీం పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.డ్రగ్స్ రహిత సమాజ స్థాపన, డ్రగ్స్ వినియోగ అలవాటు ఉన్న వారిలో మార్పు తీసుకురావడమే సంకేతంగా, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్థానిక వైద్యులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గంజాయి వినియోగం, సరఫరా కేసుల్లో ఉన్న నిందితులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి, వారి ప్రవర్తనలో మార్పు వచ్చి ఆరోగ్యకరమైన జీవనం గడపాలనే సందేశం ఇచ్చారు. సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ: "డ్రగ్స్ నిర్మూలన బాధ్యత కేవలం పోలీస్ శాఖదే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరిదీ. ప్రస్తుతం యువతను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యమని



చాటిచెప్పడమే మా సంకల్పం. డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత."

ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ నరసింహ, ఐ పి ఎస్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. పాల్గొన్న అధికారులు: పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ఆసుపత్రి వైద్యులు, ఎస్ఐలు సాయిరాం, ఏడుకొండలు, నీలిమ, ఈగల్ టీం పోలీస్ సిబ్బంది

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్: 10వుదయం ప్రతినిధిప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆత్మకూర్ (ఎస్)మండలం నెమ్మికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్ధవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి,

పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు .రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి



విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి, తహసీల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో హసింహలీ, మెడికల్ ఆఫీసర్ రమ్య రెడ్డి, ఏవో దివ్య, ఎంఈఓ దారాసింగ్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చర్ల జూన్ 10.06.2026(వుదయం ప్రతినిధి) ఆర్. కొత్తగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 10 రోజుల ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.

ఈ గ్రామ సభల లో శానిటరీ వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్ అన్నారు. ఈ గ్రామ సభకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సభలో సర్పంచ్ రవికుమార్ వ్యర్థాల నిర్వహణ గురించి మాట్లాడారు. ఘన వ్యర్థాల నిర్వహణ, నియమాలు-2026 గురించి అవగాహన కల్పించారు. దుకాణదారులు, గృహిణులు తడి, పొడి చెత్తను వేరువేరుగా ఉంచి చెత్త



సేకరణ బండిలో వేయాలని కోరారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత నీటిని మాత్రమే తాగాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిన తరువాత పంచాయతీకి తొలిసారిగా విచ్చేసిన ఇర్ప శ్రీనివాసరావును ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునారావు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, వార్డు నెంబర్లు కొమరం భద్రయ్య, కణితి రజని, చింతకాయల స్వరూప, పాయం లక్ష్మి, కారం సుధాకర్,

సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందుల రమేష్, చింతకాయల హరిబాబు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ లు, అంగన్వాడి టీచర్లు, అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానానికి భక్తుని ఉదార విరాళం

## భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి సేవలో రూ.1,01,116 సమర్పించిన గుంటూరు భక్తుడు



భద్రాచలం, 10/06/26, వుదయం ప్రతినిధి :భక్తి, సేవాభావం, దానగుణానికి ప్రతీకగా నిలిచే భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మరో భక్తుడు తన ఉదార హృదయాన్ని చాటుకున్నారు. గుంటూరు జిల్లా అగ్రహారం ప్రాంతానికి చెందిన ప్రముఖ భక్తుడు శ్రీ చిలంకుర్తి రాజు రామచంద్రన్ స్వామివారి నిత్య అన్నదాన పథకం కోసం రూ.1,01,116 విరాళాన్ని సమర్పించి తన భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. భద్రాచలం క్షేత్రానికి దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించే మహోన్నత కార్యక్రమం నిత్య అన్నదానం. ఈ కార్యక్రమానికి భక్తులు అందించే విరాళాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయి. ఈ నేపథ్యంలో శ్రీ చిలంకుర్తి రాజు రామచంద్రన్ సమర్పించిన విరాళం అన్నదాన కార్యక్రమం నిర్వహణకు మరింత తోడ్పాటునందించనుంది. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దాతను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. భద్రాద్రి శ్రీరాముని సన్నిధిలో ఈ విరాళాన్ని సమర్పించడం తన జీవితంలో ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక అనుభూతిగా భావిస్తున్నట్లు దాత తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి నిలయంగా నిలుస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది యాత్రికులు దర్శనార్థం వచ్చే ఈ పుణ్యక్షేత్రంలో నిత్య అన్నదాన కార్యక్రమం విశేషంగా కొనసాగుతోంది. ఆకలితో వచ్చే ప్రతి భక్తుడికి ఉచితంగా భోజనం అందించడం ద్వారా దేవస్థానం సేవా కార్యక్రమాలకు ఆదర్శంగా నిలుస్తోంది. దాత శ్రీ చిలంకుర్తి రాజు రామచంద్రన్ మాట్లాడుతూ, భద్రాద్రి రాముడిపై తనకు చిన్ననాటి నుంచి అపారమైన భక్తి ఉందని, స్వామివారి అనుగ్రహంతో కుటుంబం సుఖసంతోషాలతో ఉందని తెలిపారు. ఆ కృతజ్ఞతాభావంతోనే నిత్య అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళాన్ని సమర్పించినట్లు చెప్పారు. అన్నదానం అన్ని దానాలలో శ్రేష్ఠమైనదని, ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు ధార్మిక కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. దేవస్థాన అధికారులు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో నిత్య అన్నదాన పథకం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇటువంటి విరాళాలు ఆలయ సేవా కార్యక్రమాల నిర్వహణకు ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. భక్తులు సమర్పించే ప్రతి రూపాయి కూడా స్వామివారి సేవకే వినియోగించబడుతుందని వివరించారు. భద్రాచలం క్షేత్రంలో భక్తులు అందిస్తున్న విరాళాల ద్వారా నిత్య అన్నదానం, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక ప్రచార కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల అభివృద్ధి వంటి అనేక సేవా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో గుంటూరు భక్తుడు సమర్పించిన ఈ విరాళం ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆలయ వర్గాలు అభిప్రాయపడ్డాయి. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్య కృపాకటాక్షాలు దాత కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ఆశీర్వదించారు. భక్తి, సేవ, దానధర్మాలకు ప్రతీకగా నిలిచిన ఈ విరాళం భద్రాద్రి క్షేత్ర చరిత్రలో మరో విశిష్ట ఘట్టంగా నిలిచింది.

# దొంగతనం కేసు నమోదు చేసిన 24 గంటల్లోనే ఛేదన నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం

భద్రాచలం, జూన్ 10 (వుదయం ప్రతినిధి):భద్రాచలం పట్టణ పోలీసుల అప్రమత్తత, నేరాల నియంత్రణలో వారి నిబద్ధత మరోసారి రుజువైంది. పట్టణంలో నమోదైన మోటార్ సైకిల్ దొంగతనం కేసును కేవలం 24 గంటల వ్యవధిలోనే ఛేదించి, నలుగురు నిందితులను అరెస్టు చేయడంతో పాటు నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం పోలీసు శాఖ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక ఆధారాల వినియోగం, నిరంతర నిఘా కారణంగానే ఈ విజయాన్ని సాధించగలిగినట్లు అధికారులు తెలిపారు.

తేదీ 08-06-2026న భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనానికి సంబంధించిన ఫిర్యాదు అందడంతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను సేకరించి నిందితుల కదలికలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. వారి వద్ద ఉన్న నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటి వివరాలను పరిశీలించగా వివిధ ప్రాంతాల్లో దొంగిలించబడిన వాహనాలుగా గుర్తించారు. విచారణలో నిందితులు నల్గొండ ప్రాంతానికి చెందిన వారిగా తేలింది. విలాసవంతమైన జీవితం గడపాలనే ఆశతో, శ్రమ లేకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్ సైకిల్ దొంగతనాలను వృత్తిగా మార్చుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో హైదరాబాద్, ఖమ్మం, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో కూడా అనేక ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. అంతేకాకుండా, ఈ ముఠా కార్యకలాపాలు కేవలం వాహనాల దొంగతనాలకే పరిమితం కాలేదని దర్యాప్తులో వెల్లడైంది. దొంగిలించిన మోటార్ సైకిళ్లను ఒడిశా రాష్ట్రంలోని గంజాయి అక్రమ రవాణాదారులకు అప్పగించి, ప్రతిఫలంగా గంజాయిని తీసుకుని ఇతర ప్రాంతాలకు తరలించే అంతర్రాష్ట్ర అక్రమ కార్యకలాపాల్లో కూడా పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో నిందితులు నాలుగు దొంగిలించిన మోటార్ సైకిళ్లపై ఒడిశాకు వెళ్తుండగానే భద్రాచలం పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడం విశేషం. ఈ అరెస్టులతో పలు జిల్లాల్లో నమోదైన మరికొన్ని దొంగతనాల కేసులకు కూడా కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.




నిందితుల నేర చరిత్రను పూర్తిస్థాయిలో పరిశీలిస్తూ ఇతర రాష్ట్రాల పోలీసు శాఖలతో కూడా సమన్వయం చేస్తున్నట్లు సమాచారం. నిందితులను భద్రాచలం టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్ గారు గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపింది. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను సేకరించేందుకు పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన భద్రాచలం టౌన్ పోలీసుల పనితీరును డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆస్తులను కాపాడటంలో, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందికి ప్రశంసలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలను రోడ్ల పక్కన నిర్లక్ష్యంగా ఉంచకుండా భద్రమైన ప్రదేశాల్లోనే నిలిపివేయాలని, స్టీరింగ్ లాక్‌లు, అదనపు భద్రతా తాళాలు ఉపయోగించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నివారణలో సహకరించవచ్చన్నారు. రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. భద్రాచలం పోలీసుల ఈ విజయవంతమైన చర్యతో పట్టణ ప్రజల్లో భద్రతాభావం మరింత పెరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. నేరస్థులు ఎంత తెలివిగా వ్యవహరించినా చట్టం చేతుల నుండి తప్పించుకోలేరనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నేర నియంత్రణలో పోలీసులు చూపుతున్న అప్రమత్తత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ప్రజల సహకారం కలిసివస్తే సమాజాన్ని మరింత సురక్షితంగా మార్చవచ్చని ఈ ఘటన నిరూపించింది.

# అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, వుదయం బ్యూరో జూన్ 10:అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 10 లక్షల మంది వరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. వివిధ కారణాల వల్ల మిగిలిన 20 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. అనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో అనామలీలను గణనీయంగా తగ్గించగలిగామని, గతంలో 30 శాతం ఉన్న అనామలీలను ప్రస్తుతం 20 శాతానికి తగ్గించామని తెలిపారు. 80 శాతం మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో సిస్టమ్ ద్వారా గుర్తించిన అనామలీలకు నోటీసులు జారీ చేసి పరిశీలన చేపడతామని చెప్పారు. తండ్రి-కొడుకు సంబంధంగా మ్యాపింగ్ చేసిన ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నా, తాత-మనవడు సంబంధంగా నమోదు చేసిన వారి మధ్య తక్కువ వ్యత్యాసం ఉన్నా వాటిని అనామలీలుగా పరిగణించి నోటీసులు జారీ అవుతాయని తెలిపారు. అనామలీల సమస్య పరిష్కారానికి పూర్తి ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలు గల ప్రతి అనామలీ ఓటరుకు నోటీసులు జారీ చేసి, వారి వివరణలు స్వీకరించి సవరణలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరుస్తామని తెలిపారు. అనామలీలుగా గుర్తించిన ఓటర్ల వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు జూలై 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. పాత ఎస్ఎస్ఆర్ జాబితాలో ఉండి మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని, రేషన్ కార్డును గుర్తింపు పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని ఓటర్ల ప్రస్తుత స్థితి, గ్రామంలోనే నివసిస్తున్నారా, జీవించి ఉన్నారా లేదా, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనన తేదీలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.

జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.

జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు స్వీకరిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బీఎల్‌వో వివరాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, రమేష్, పి. నాగరాజు, బీజేపీ ప్రతినిధులు రాజేష్, వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాలరావు, సత్యనారాయణ, సిపిఎం డి.తిరుపతి, ఎన్.వీరబాబు, ఆప్ ప్రతినిధి పి.శ్రీనివాస్, టీడీపీ పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, బిఎస్పి సిహెచ్ నాగేశ్వర రావు, ఎం.నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ కౌన్సిలర్లు




కామారెడ్డి, జూన్ 10 (వుదయం ప్రతినిధి):–కామారెడ్డి మున్సిపల్ పరిధిలో రాబోయే వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని శానిటైజేషన్, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ పర్వతాలు కి బీజేపీ కౌన్సిలర్ల బృందం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని 49 వార్డులలో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని వర్షాకాలం సమీపిస్తున్నప్పటికీ దూర దృష్టిలో ఆలోచించి సమస్యలు రాకుండా నివారణ చర్యలు చేపట్టే స్థితిలో మున్సిపల్ యంత్రాంగం లేకపోవడం శోచనీయం అని అన్నారు. గత వర్షాకాల వరదల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ, కాలువల్లో ఉన్న మట్టి తీసివేసే పనులు ఇంతవరకు చేపట్టడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని , అంటువ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలు ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. ఇకనైనా మొద్దు నిద్ర మాని చర్యలు చేపట్టాలని అన్నారు.

# బొల్లారం గ్రామసభలో కీలక తీర్మానాలు

**విద్య, వ్యవసాయం, జల సంరక్షణపై ప్రత్యేక దృష్టి**



నాగిరెడ్డిపేట్,వుదయం మండలంలోని బొల్లారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బద్దిగారి ప్రభుగౌడ్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, విద్య, వ్యవసాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై పలు కీలక తీర్మానాలు చేశారు. గ్రామసభలో బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తీర్మానించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య, పారిశుద్ధ్య జాగ్రత్తలు, ఉపాధి హామీ పథకం నూతన మార్గదర్శకాలు, ఓటరు జాబితా సవరణ, విద్యుత్ భద్రత, రైతులకు వానాకాల సాగు సూచనలపై వివరించారు. అలాగే మొక్కజొన్న పంటకు ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని గ్రామసభలో తీర్మానం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎల్లారెడ్డి డీఎల్‌పీఓ సురేందర్ మాట్లాడుతూ జల సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంతలు, పర్కొలేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్లు నిర్మించి భూగర్భ జలాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం నల్లా బిల్లులు చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అమలుపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దిగారి ప్రభుగౌడ్, డీఎల్‌పీఓ సురేందర్, ఎంపీఓ ప్రభాకర్ చారి, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్, జీపీఓ లక్ష్మణ్, ఏఈఓ రజిత, ఉపసర్పంచ్ గద్దమీది స్వరూప, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాకాలంపై అప్రమత్తంగా ఉండాలి

**గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం**

**సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్**



పిట్లం(నిజాంసాగర్) జూన్ 10 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన గ్రామ సభలో పిట్లం సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్తులతో చర్చించి, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సభలో మాట్లాడుతూ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, మురుగు కాలువల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ప్రమాదకర ప్రాంతాల సమీపంలో నిర్లక్ష్యంగా సంచరించకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం.

పారిశుద్ధ్యాన్ని కాపాడటం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ అన్నారు. గ్రామ సభలో గ్రామస్తులు తమ సమస్యలు, అవసరాలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సభలో గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోల్డ్ అప్రైజర్ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన బీజేపీ శ్రేణులు

జన్నారం, జూన్ 10(వుదయం విలేకరి) రాష్ట్ర సహకార టీడీసీసీ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా జన్నారం నుండి ఎన్నికైన శ్రీరాముల గంగాధర్‌ను బీజేపీ శ్రేణులు సన్మానించారు. అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు కూడా అయిన శ్రీరాముల గంగాధర్ ఎన్నిక సందర్భంగా బుధవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మధుసూదన్ రావు, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, మాజీ అధ్యక్షులు గోలి చందు,ఎస్టీ మోర్చా అధ్యక్షులు బద్రీనాయక్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, బీజేపీ నాయకులు రాజారావు, ప్రహ్లాద్, సంతోష్, కనకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది - మంత్రి పొన్నం ప్రభాకర్



పెద్దపల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 ౹+ూ=ఒ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు 16, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12, పెద్దపల్లి జిల్లాకు 15, జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.

మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సత్తుపల్లిలో నేడు విద్యుత్ అంతరాయం

సత్తుపల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోనీ సత్తుపల్లి టౌన్ 2 ఫీడర్ లో చెట్లు నరికే నిమిత్తం ద్వారకాపురి , గాంధీ నగర్ ఏరియా లో గురువారం ఉదయం 8.30 గంటల నుంచి ఉ.10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సత్తుపల్లి టౌన్ ఏఈ శరత్ కోరారు.

# మంథనిలో వార్డు సభలు నిర్వహణ

**ప్రజా సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ**

**పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన**

మంథని, జూన్ 10 (వుదయం ప్రతినిధి):మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 5వ వార్డులకు సంబంధించిన వార్డు సభను బుధవారం కూచిరాజ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని అవగాహన కల్పించారు.



ఇంకుడు గుంతల నిర్మాణం, భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణం అందించేందుకు మొక్కల పెంపకం, తాగునీటి సంరక్షణ, రహదారులు మరియు వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం వార్డుల ప్రజల సమస్యలను తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మద్దికట్ల స్రవంతి, ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, తహసీల్దార్ అరిఫోద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి నీలిమ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అధిక ధరలను నియంత్రించడంలో బిజెపి మోడీ సర్కార్ విఫలం...

**ధరలను నియంత్రించకుంటే మరింత ఆందోళన ఉధృతం చేస్తాం...**

**సిపిఐ జిల్లా కార్యదర్శ తాండ్ర సదానందం...**

పెద్దపల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) దేశంలో నిత్యవసర ధరల నియంత్రణలో బిజెపి మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రాబోయే రోజుల్లో ధరల నియంత్రణ చేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారిందనీ, వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు పప్పులు నూనెలు కూరగాయల వంటి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయనీ, అచ్చేదిన్ వస్తాయని చెప్పి సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు జేబులకు చిల్లులు పెడుతున్నారనీ, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆదాయాలు పెరగడం లేదు కానీ ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయనీ, దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందనీ, ధరల పెరుగుదలతో సామాన్యుడిని లూటీ చేస్తునా బిజెపి పాలన నశించాలనీ ,అడ్డు అదుపు లేని ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలే కారణమని అన్నారు. ధరల పెరుగుదలలో అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయనీ, ఇల్లు గడవడమే భారంగా



మారి భవిష్యత్ మరింత అంధకారం అవుతుందని అన్నారు 2014లో పెట్రోల్ ధర 72 రూపాయలు ఉంటే ఇటీవల ధరలు పెరిగి ప్రస్తుతం 111, డిజిల్ ధర చాలా తక్కువగా లీటర్కు 55 ఉండేది కానీ ఇప్పుడు 103 రూపాయలకు చేరుకుందనీ, 2014లో గ్యాస్ ధర 450 ఉంటే ఇప్పుడు 1120 కి , వాణిజ్య సిలిండర్ 1600 ఉంటే ప్రస్తుతం దాని రేటు ?3,367 రూపాయలు అయిందనీ, వంటనూనె అవసరాల కోసం ఎక్కువగా ఇతర దేశాలు మలేషియా ఇండోనేషియా వంటి దేశాల దిగమతులపై ఆధారపడుతున్నాం 2014లో కేజీ ఆయిలు 90 రూపాయల లోపు ఉన్న సన్ఫ్లవర్ ఆయిల్ కోవిడ్ సమయంలో మరింత అంతర్జాతీయ సరఫరా సమస్యల వల్ల 200 కు వెళ్ళింది ప్రస్తుతం 2026 లో మార్కెట్ కాస్త స్థిరపడి బ్రాండ్ ను బట్టి 160 రూపాయలు మధ్య కొనసాగుతా ఉన్నాయనీ, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ వాడే కందిపప్పు ధరల్లో గత పదేళ్లలో భారీ మార్పు వచ్చింది 2014లో 75 లోపు ఉన్న కందిపప్పు ఇప్పుడు డబుల్ ధరలు 165 వరకు పలుకుతుంది ఇప్పటికైనా అధిక ధరలను నియంత్రించకపోతే రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్కు వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కేంద్ర ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. అనంతరం అధిక ధరలను నియంత్రించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ రాజేశ్వరికి సీపీఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి గోశిక మోహన్, కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కన్నం లక్ష్మీనారాయణ, మడికొండ ఓదెమ్మ, తాళ్లపల్లి లక్ష్మణ్, కౌన్సిల్ సభ్యులు అసల రమా, కందుకూరి రాజారత్నం, అంజి, మాటాడి శంకర్, ఆరెపల్లి మానస్ కుమార్, కల్లేపల్లి నవీన్ కుమార్, శనిగరపు చంద్రశేఖర్, తిరుమల, అజ్మీర్ కరీం, యజరాజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులచే గేయాలు ఆలపించారు.

# జగిత్యాల జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదు...

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు...**

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా రికార్డు స్థాయిలో వరి మొక్కజొన్న కొనుగోళ్లు...**

**48 నుంచి 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ...**

**హమాలీల గన్నీ బ్యాగుల కొరత ఉన్నప్పటికీ రికార్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి...**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు స్థాయిలో వరి మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు రబీ 2025–26 సీజన్‌లో జిల్లాలో 5.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 5.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు జిల్లాలో ఏర్పాటు చేసిన 436 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని కొనుగోళ్లు సక్రమంగా లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు ఈ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమన్నారు మిల్లర్ల వద్ద స్థల సమస్యలు ఎదురైన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించారని మిల్లర్లు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు ప్రతి మూడు రోజులకు ఒకసారి క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించామని తెలిపారు మొత్తం 81,954 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 1,075 కోట్ల రూపాయలు విడుదల చేశామని దాదాపు 90 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు రైతుల ఖాతాల్లో 48 నుంచి 72 గంటల్లోనే నగదు జమ అవుతోందని పేర్కొన్నారు హమాలీల కొరత గన్నీ బ్యాగుల కొరత వంటి అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ జిల్లాలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరి 47 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహించగలిగామని మంత్రి వెల్లడించారు మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి




ధాన్యంలో 10 కిలోల కోత విధించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు ఆయనకు సంబంధించిన ట్రక్ షీట్‌ను మీడియా ముందు ఉంచుతున్నామని మొత్తం 190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి చెల్లింపులు కూడా చేసినట్లు స్పష్టం చేశారు దేశంలో ఇంత పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని మంత్రి తెలిపారు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోళ్లతో పాటు ఇతర పంటల కొనుగోళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో రికార్డు స్థాయిలో వరి మొక్కజొన్న దిగుబడులు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు జిల్లాలో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 1,100 కోట్ల రూపాయలకు పైగా జమ చేసినట్లు తెలిపారు ఈ సీజన్‌లో సుమారు 47 వేల టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటించగా తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అన్ని పంటలను కొనుగోలు చేస్తోందన్నారు ఆంధ్రప్రదేశ్ బీహార్ వంటి రాష్ట్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరగలేదని తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి మంత్రులు జిల్లా యంత్రాంగం సమన్వయంతో భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించామని పేర్కొన్నారు రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ పౌర సరఫరాల శాఖ అధికారులు మీడియా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు

**ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు**

**ప్రభుత్వ కళాశాలల్లో చేరాలి**

మంథని, జూన్ 10 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలని, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఆడెపు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన –– ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్)లో భాగంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మెరుగైన



విద్యా వాతావరణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంటూ, ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, బోధనేతర సిబ్బంది సుధాకర్, రాజు, దుర్గరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.